ప్రజాశక్తి

బుధవారం 5 జూన్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సైకిల్ విజయదుందుభి..!

సార్వత్రిక ఎన్నికలు చరిత్ర తిరగరాశాయి. టిడిపి,వైసిపి నేతలతోపాటు ప్రజలు కూడా ఊహించని విజయం టిడిపి సొంతమైంది. నెల్లూరు చరిత్రలో భారీ విజయాన్ని ఆపార్టీ సొంతం చేసుకుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 స్థానాల్లో టిడిపి ఘన విజయం సాధించింది. నెల్లూరుజిల్లాలోని ఎనిమిది స్థానాల్లో భారీ విజయం సొంతం చేసుకుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 2.36 లక్షల మెరాజ్టీ సాధించారు. నెల్లూరు సిటీ ఎంఎల్ఎ పొంగూరు నారాయణ 70 వేలు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 50 వేల పైగా మెజార్టీ సాధించారు. చివరి వరకు ఉత్కంఠ రేపిన సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనూహ్య విజయం సొంతం చేసుకున్నారు. తొలి నుంచి ఆదిపత్యం ప్రదర్శి:ంచారు. నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సొంతం చేసుకున్నారు. మూడో సారి ఘన విజయం సాధించారు. ఈ విజయంతో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ తుది ఫలితాలు వెల్లడి కాలేదు. ఇవి వస్తే టిడిపి అభ్యర్థులు మరింత ఆధిక్యత ప్రదర్శిస్తారు.

- -ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాలు సొంతం
- -'సోమిరెడ్డి' ఘన విజయం
- -'కోటంరెడ్డి' హ్యాట్రిక్
- -"వేమిరెడ్డి 'దంపతుల విజయ విహారం
- -'పొంగూరు' 70,513 మెజార్టీ
- -టిడిపి నేతలు, ప్రజలకు విస్తుపోయే విజయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఊహకందని ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. నెల్లూరు నగరంలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని కాలేజీకి తెల్లవారుజామున 4 గంటలకు సిబ్బంది చేరుకున్నారు. ఉదయం 6 గంటలకు టిడిపి, వైసిపి,సిపిఎం, కాంగ్రెస్ కౌంటింగ్ ఏజెంట్లు చేరుకున్నారు. ఇంజినీరింగ్ కాలేజీలోని నార్త్ బ్లాక్‌లో ఎనిమిది నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగాయి. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించారు. అనంతరం ఈవిఎంలను లెక్కించారు. సర్వేపల్లి, కోవూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కందుకూరు, కోవూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ, నెల్లూరు పార్లమెంట్‌కు ఓట్లు లెక్కించారు. ఉదయం 9 గంటలకే తొలి ఫలితాలు వెలువడ్డాయి. జిల్లాలో ఎంతో ఉత్కంఠ రేపిన సర్వేపల్లి ఫలితాలు ఆసక్తిగా సాగాయి. తొలి రౌండ్‌లో 120 ఓట్లు వైసిపి ఆధిక్యత ప్రదర్శిం చింది. మూడు రౌండ్లు వరకు వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదిక్యత ప్రదర్శిం చారు. అటు తరువాత టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి ప్రతి రౌండ్‌లోని ఆదిక్యత సాధిం చారు. ఆత్మకూరు, ఉదయగిరి నియో జకవర్గంలో తొలుత వైసిపి అభ్యర్థులు కొద్ది మెజార్టీ సాధించారు. అనంతరం ప్రతి రౌండ్‌లోనూ టిడిపి అభ్యర్థులు మెజార్టీ సాధించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలు, పార్ల మెంట్ పరిధిలోని ఏడు నియో జకవర్గాల్లోనూ టిడిపి విజయం సాధించింది. వైసిపి అభ్యర్థులు ఎక్కడా టిడిపికి కనీసం

▸ 2లో



కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి హ రినారాయణన్

వస	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	టిడిపి.	వైసిపి	మెజార్టీ
1	కందుకూరు	228979	107546	89733	17813
2	కావలి	238553	104271	74520	29751
3.	ఆత్మకూరు	215401	87106	80226	6880
4.	కోవూరు	267345	126978	74615	52363
5.	నెల్లూరు సిటి	239497	118126	47613	70513
6.	నెల్లూరు రూరల్	280888	105537	73566	31971
7	ఉదయగిరి	241677	99727	90983	9566
8	సర్వేపల్లి	232011	103278	86990	16288

నోట్ - పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇందులో చేర్చలేదు.



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
నెల్లూరు లోకసభ (టిడిపి)



ఆనం రామనారాయణరెడి
ఆత్మకూరు (టిడిపి)



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
సర్వేపల్లి (టిడిపి)



పొంగూరు నారాయణ
నెల్లూరు నగరం (టిడిపి)



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
నెల్లూరు రూరల్ (టిడిపి)



ఇంటూరి నాగేశ్వరరావు
కందుకూరు (టిడిపి)



కావ్య కృష్ణారెడ్డి
కావలి (టిడిపి)



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
కోవూరు (టిడిపి)



కాకర్ల సురేష్
ఉదయగిరిర (టిడిపి)



టిడిపి జాతీయ నేత బీద రవిచంద్ర ఇంట్లో నేతల సంబరాలు



'కోటంరెడ్డి'కి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి వరుసగా మూడవ సారి శాసనభ్యులుగా గెలుపొందిన టిడిపి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కమ్యూనిటి పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపారు. మంగళవారం మాగుంట సుబ్బరా మిరెడ్డి విగ్రహం సెంటర్‌లోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో కలిసిన కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటి నాయకులు శాఖవరపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు నూతనంగా అసెంబ్లీ కి టిడిపి శాసనసభ్యుడిగా ఎన్నికైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలసి పూలబొకేలను అందజేసి, శాలువాను కప్పి శుభాభినందనలు తెలిపారు.

వి.వి పాలెంలో

'ఇంటూరి' మెజారిటీ 2,766

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో టిడిపి ఘన విజయం సాధించింది. వలేటివారిపాలెం మండలంలో వైసి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూద నయాదవ్ కంటే ఎన్‌డిఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావుకు 2, 756 ఓట్లు మెజారిటీ లభించింది. మండలంలోని 21 గ్రామ పంచాయతీలలోని 46 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,5265 ఓట్లకు గానూ 31982 ఓట్లు పోలయ్యాయి. అందులో ఎన్‌డిఎ అభ్యర్థి నాగేవ్వరావుకు 15,806 ఓట్లు రాగా వైసిపి ఎంఎల్ఎ అభ్యరి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు 18, 246 ఓట్లు లభించాయి. వైసిపి అభ్యర్థి బురా మధుసూదన్ యాదవ్ కంటే ఎన్‌డిఎ అభ్యర్థి నాగేశ్వరావుకు 2,750 ఓట్లు మెజారిటీ లభించింది. పంచాయతీల వారీగా వచ్చిన మెజారిటీ వివరాలిలా ఉన్నాయి. పోలినేనిచెరువు పంచాయతీలో వైసిపికి 133 ఓట్లు మెజారిటీ అంకపాలపురం పచాయతీలో వైసీపీకి 82 ఓట్లు మెజారిటీ లింగపాలెంలో 88 ఓట్లు టీడీపీకి, వలేటివారి పాలెం 760 ఓట్లు టిడిపికి చుండిలో టిడిపి 170 ఓట్లు మెజారిటీ, కాకర్లవారిపాలెంలో వైసిపికి 181 ఓట్లు మెజారిటీ అమ్మపాలెంలో 74 ఓట్లు, వైసిపికి బంగారక్కపాలెంలో 26 ఓట్లు, వైసిపికి అయ్యవారిపల్లెలో 135 వైసిపికి పోలినేనిపాలెంలో 66, టిడిపికి జమీనఉప్పలపాడులో రెండు పార్టీలకు సమానంగానూ శామీరపాలెంలో టీడీపీకి 192, కొండనముద్రంలో 217 టీడీపీకి శాఖవరంలో 402 టీడీపీకి, పోకూరులో 582 టీడీపీకి, బడేవారిపాలెంలో 223 టీడీపీకి, నూకవరంలో 55 టీడీపీకి, నేకునాంపురంలో 283 టీడీ పీకి, కాకుటూరులో 247 వైసీపీకి శింగమ నేనిపల్లెలో 316 టీడీపీకి, నలదలపూరులో 253 టీడీపీకి, కళవళ్లలో 251 టీడీపీకి కొండారెడ్డిపాలెంలో 124 వైసీపీకి మెజారిటీ లబించింది. చుండి చరిత్రలో ఇప్పటివరకూ టీడీపీకి మెజారిటీ లబించలేదు. ఇప్పుడు జరిగిన ఎన్నికల పలితాలలో 170 ఓట్లు టీడీపీకి మెజారిటీ వచ్చింది.

144 సెక్షన్ అమలుతో నిర్మానుష్యంగా రహదారులు



నిర్మానుష్యంగా ఉన్న వలేటివారిపాలెం

సైకిల్ విజయదుందుభి..!

మొదటి పేజీ తరువాయి

పోటీ ఇవ్వలేకపోయారు. ప్రజలు ఓపిగ్గా ఓట్లు వేసింది ప్రభుత్వానికి వ్యతిరేకంగానని తేలిపోయింది. ఈ ఎన్నికల్లో అనేక రికార్టులు సొంతం చేసుకున్నారు. నెల్లూరు నగరం నుండి రెండోసారి పోటీచేసిన టిడిపి అభ్యర్థి పొంగూరు నారాయణ భారీ విజయం సొంతం చేసుకున్నారు. ఏకంగా 70513 ఓట్లు మెజార్టీ సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు రావాల్సి ఉంది. నెల్లూరు రూలర్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సొంతం చేసుకున్నారు. మూడో సారి భారీ విజయం సాధించారు. సర్వేపల్లి నియోజవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఓటమి చెందిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి భారీ విజయం సొంతం చేసుకున్నారు. కొత్తగా రాజకీయాల్లో వచ్చిన కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సుమారు 52,363 ఓట్లు భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు.

'వేమిరెడ్డి' భారీ విజయం..!

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఒక్కరే తన వైసిపి నుంచి బయటపడ్డారు. చివరి వరకు వైసిపిలో ఉండి టిడిపిలో చేరారు. తన భారీ విజయాన్ని ఆయన బిత్తరపోయారు. జిల్లాలో టిడిపి ఉత్సాహానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి ఉంది. ఆర్థికంగా ఆయన అనేక మంది అభ్యర్థులకు సహాయం చేశారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో నెల్లూరు సిటి, నెల్లూరు రూరల్, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కోవూరు వస్తాయి. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఓట్లు లెక్కింపులు వేమిరెడ్డి భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (టిడిపి) 750771 ఓట్లు, విజయసాయిరెడ్డి (వైసిపి) 514375, కె.రాజు (కాంగ్రెస్) 53264 ఓట్లు సాధించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సమీప వైసిపి అభ్యర్థిపై 2,36,396 ఓట్లు మెజార్టీ సొంతం చేసుకున్నారు.

'టిడిపి' ఘన విజయం..!

నెల్లూరు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలు, నెల్లూరు పార్లమెంట్ నియో జకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు భారీ విజయం సొంతం చేసుకున్నారు. కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి (టిడిపి) 104271, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (వైసిపి) 74520 ఓట్లు, పొదలకూరు కళ్యాణ్ (కాంగ్రెస్) 2309 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి 29751 ఓట్లు భారీ మెజార్టీ సాధించారు. కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరు నాగేశ్వరరావు (టిడిపి) 107546, బుర్రా మధుసూధన్‌రావ్ (వైసిపి) 89733 ఓట్లు, గౌస్ మొహిద్దీన్ (కాంగ్రెస్) 2281 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి సుమారు 17813 ఓట్ల మెజార్టీలో గెలిచారు. కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (టిడిపి) 126978 ఓట్లు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసిపి) 74615 ఓట్లు, కిరణ్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) 3150 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి సుమారు 52363 ఓట్లు భారీ మెజార్టీ సాధించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (టిడిపి) 105537 ఓట్లు, ఆదాల ప్రభాకర్‌రెడ్డి (వైసిపి) 73566 ఓట్లు, ఫయాజ్ (కాంగ్రెస్) 4189 ఓట్లు వచ్చాయి,. టిడిపి అభ్యర్థి 31971 ఓట్లు భారీ మెజార్టీ సాధించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామానారాయణరెడ్డి (టిడిపి) 87106, మేకపాటి విక్రమ్‌రెడ్డి (వైసిపి) 80226 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థికి 6880 ఓట్లు మెజార్టీ వచ్చింది. ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల సురేష్ (టిడిపి) 99727, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (వైసిపి) 90983 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి 9566 ఓట్లు మెజార్టీ సాధించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పి. నారాయణ (టిడిపి) 1,18,126 , ఖలీల్ అహ్మద్ (వైసిపి) 47613, మూలం రమేష్ (సిపిఎం) 1982 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి 70513 ఓట్లతో విజయం సాధించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (టిడిపి) 103278, కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసిపి) 86990 ఓట్లు, చంద్రశేఖర్‌రావు (కాంగ్రెస్) 1570 ఓట్లు వచ్చా,యి. టిడిపి అభ్యర్థి 16,288 ఓట్లు మెజార్టీ సాధించారు. పోస్టల్ బ్యాలెట్ సుమారు 25 వేల ఓట్లు ఉన్నాయి. ఈ లెక్కలు ఇక్కడ ఇవ్వలేదు. అవి కలిస్తే టిడిపి అభ్యర్థుల మెజార్టీ భారీగా పెరుగుతుంది.

కౌంటింగ్ జరిగిందిలా..!

ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీ మంగళవారం ఉదయం నుండే కౌంటింగ్ జరిగింది. కాలేజీలోని నార్త్ బ్లాక్‌లో కౌంటింగ్ ప్రక్రియ సాగింది. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉన్న ఇవిఎలకు ఉదయం సీల్ తీశారు. . టిడిపి, వైసిపి,తోపాటు ఇతర పార్టీల ఏజెంట్లను దగ్గర పెట్టుకొని స్ట్రాంగ్ రూమ్ సీల్స్ తీశారు. అటు తరువాత ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు రూమ్‌లకు బాక్స్‌లు తీసుకొచ్చారు. . జిల్లా వ్యాపితంగా ఉన్న 19.44 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఇవి కాకుండా వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాల ఓట్లు తిరుపతి ప్రాంతానికి తరలించారు. కందుకూరు నియోజకవర్గంలో



ఓట్లు లెక్కింపు దృశ్యం

203637 ఓట్లు పోలయ్యాయి. ఇందుకోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 20 రౌండ్లలో ఫలితాలు వెల్లడించారు. . కావలి నియోజకవర్గంలో 198066 ఓట్లు 14 టేబుళ్ల, 23 రౌండ్లు, ఆత్మకూరు 179829 ఓట్లు 20 రౌండ్లు, కోవూరు 211976 ఓట్లు 24 రౌండ్లు, నెల్లూరు సిటి 171763 ఓట్లు 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ 190324 ఓట్లు, 21 రౌండ్లు, సర్వేపల్లి 194618 ఓట్లు 21 రౌండ్లు, ఉదయగిరి 197970 ఓట్లు 24 రౌండ్లల్లో ఓట్లు లెక్కిపు పూర్తి చేశారు. అధికారిక లెక్కల ప్రకారం మధ్యాహ్నం 3 నుండి 4 గంటల్లోపు ఓట్ల లెక్కింపు పూర్తి చేశారు. కలెక్టర్ , ఎన్నికల అధికారి హ రినారాయణన్ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఏజెంట్లు, మీడియా, అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎక్కడా ఎలాంటి వివాదాలు లేకుండా కౌంటింగ్ పూర్తి చేశారు.

టిడిపి నేతల సంబరాలు...!

టిడిపికి ఊహించని విజయం సొంతం కావడంతో టిడిపి, కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. సర్వేపల్లిలో విజయం రాగానే గొలగమూడి వెంకయ్యస్వామి గుడిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన నివాసం వద్ద పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. టిడిపి జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, బీద రవిచంద్ర ఉదయం నుండి పెద్ద స్కీన్ ఏర్పాటు చేసుకొని ఫలితాలు తిలకించారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. జిల్లా వ్యాపితంగా వందలాది మంది మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసానికి తరలివచ్చారు. ఆనం రామనారాయణరెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, ఇళ్ల, ఆఫీసు వద్ద సంబరాలు చేసుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆఫీసుతోపాటు నియోజకవర్గం అంతా ఆయన అనుచరులు బాణ సంచా కాల్చారు. జిల్లా వ్యాపితంతాటిడిపి కూటమి అభిమానులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.

పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో రోజురోజుకీ పారిశుధ్య పరిస్థితులు దిగ జారుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఎక్కడా కనపడని మురుగు చెత్త కుప్పలు ఇప్పుడు దర్శనమిస్తున్నాయి. పారిశుధ్యంపై అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై ఉన్న చెత్త కుండీలు నిండి కంపుకొడుతున్నాయి. కందుకూరు పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ గడిచిన 15 ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. అయినా చెత్తకుండీల వద్ద పడేసిన చెత్తను తొలగించలేని పరిస్థితి ఏర్పడిందంటే నిర్లక్ష్యం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంటింటి చెత్త సేకరించిన పారిశుధ్య కార్మికులు చెత్తను కుండీల వద్ద వేస్తున్నారు. కుండిల వద్ద పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లు ఆటోలు ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించే ప్రక్రియ కందుకూరులో ఉంది. ప్రస్తుతం ఆ పరిస్థితి సక్రంగా కొన సాగడం లేదు. పేటలో మురుగు కాలవల క్లీనింగ్ కూడా తరచుగా జరగడం లేదు. గతంలో వారానికి 15 రోజులకు ఒకసారి మురుగు కాలవలు క్లీన్ చేసే ఆనవాయితీ ఈ మున్సిపాలిటీలో ఉంది. కాలువల నుంచి తీసిన పూడికను అప్పటికప్పుడే బయటికి తరలించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. కాలవల్లో తీసిన పూడిక కుప్పలు కుప్పలుగా రోడ్లపై దర్శన మిస్తున్నాయి.పారిశుధ్య పరిస్థితులు ఇలాగే కొనసాగితే కందుకూరులో ప్రజల రోగాల భారినపడే అవకాశముందని చెబుతున్నారు.



కందుకూరు వీధుల్లో పేరుకుపోయిన చెత్త



'కోటంరెడ్డి'కి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి వరుసగా మూడవ సారి శాసనభ్యులుగా గెలుపొందిన టిడిపి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కమ్యూనిటి పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపారు. మంగళవారం మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం సెంటర్‌లోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో కలిసిన కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటి నాయకులు శాఖవరపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు నూతనంగా అసెంబ్లీ కి టిడిపి శాసనసభ్యుడిగా ఎన్నికైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలసి పూలబొకేలను అందజేసి, శాలువాను కప్పి శుభాభినందనలు తెలిపారు.

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు..

- అవస్థల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్ల లేక పోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతు న్నాయి గానీ దుకాణాలలో వస్తువులు కొనుగోలుకు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు, మద్రాస్‌కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరువ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనం లేదు. పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు.



మరుగుదొడ్లు లేని దృశ్యం



గొలగమూడిలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వెంకటాచలం: గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమంలో మంగళవారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమిరెడ్డి విజయం ఖరారైన వెంటనే గొలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ అర్చకులు సోమిరెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆకాశాన్నంటుతున్న పశుగ్రాసం ధరలు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలో పాలు ఇచ్చే ఆవు గేదెలు తినే ఎండు గడ్డి ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. సరైన వర్షాలు లేకపోవడం వల్ల పంటలు సరిగా పండకపోవడంతో వరికి భారీ గిరాకీ పెరిగింది. గతంతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా వరిగడ్డి చాలా కొరతగా ఉంది. పశువుల పోషకదారులు అధిక రేట్లు పెట్టి ఎండు గడ్డి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో పశువులు మేపుకునేందుకు బీడు భూములు ఎక్కువగా లేకపోవడంతో వరిగడ్డి వేరువేరు ప్రాంతాల నుంచి కట్ట రూ.80 నుండి 100 రూపాయలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చేసరికి రూ.120 నుండి 150 రూపాయలు మధ్యలో రేటు పడుతుంది. వసుపోషణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం పశుపోషణలదారులను ఆదుకోవాలని కోరారు.

కోవూరు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-విడవలూరు: ఎన్‌డిఎ కూటమి కోవూరు అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎండను సైతం లెక్క చేయక పెద్ద ఎత్తున తరలివచ్చి, క్యూ లైన్ లో బారులు తీరి, ఎంతో సమయం వేచి ఉండి కోవూరు అభివృద్ధి చెందాలి. అరాచక పాలన పోవాలి అనే ఒకే ఒక లక్ష్యంతో తనపై నమ్మకంతో ఎన్‌డిఎ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని కోవూరు టిడిపి అభ్యర్థి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులు, వారి మార్గదర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నానని తెలిపారు. మీ అందరి సహకారంతో కోవూరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

కావలిని గంజాయి రహిత నియోజకవర్గంగా చేస్తా...

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గంలో మునుపెన్నడు, ఏ ఎంఎల్ఎ సాధించని రికార్డు మెజారిటీ దగుమాటి కావ్య క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) సాధించి ఘన విజయం సాధించారు. 23 రౌండ్లుగా లెక్కింపు ప్రారంభం కాగా, ప్రతి రౌండ్‌లో ఆయన ఆధిక్యత సాధించారు. భారీ ఓట్లమెజారిటీతో ఆయన గెలుపొందడంతో మంగళ వారం కావలి, నెల్లూరు, ఉదయగిరిలో సంబరాలు అంబరాన్నంటాయి. స్వీట్స్ పంచుకొని సంబరాలు నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి నేతలు ఆయనకు స్వీట్స్ తినిపించి సంతోషాలను పంచుకున్నారు. కావ్య గెలుపుతో అభిమానుల సంతోషాలకు అవధులు లేకుండా పోయింది. కావలి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తానని కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీపై నమ్మకం, అధినేత చంద్రబాబు నాయుడుపై విశ్వాసం, యువ నాయకుడు లోకేష్ నాయకత్వ లక్షణాలు, తనపై అభిమానంతో ఆదరించి రికార్డు మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.. కావలి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఉండేలా, గంజాయి రహిత నియోజకవర్గంగా చేస్తానని తెలిపారు.

పార్లపల్లిలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-వెంకటాచలం: పార్లపల్లి లో టీడీపీ కార్యకర్తలు సంబరాలు గ్రామంలో ర్యాలీ నిర్వహించి భారీ ఎత్తున బాణా సంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. పార్లపల్లి పోలింగ్ బూత్‌లో 123 ఓట్లు టీడీపీ మెజారిటీ ఇచ్చిన పార్లపల్లి, చెర్లోపల్లి ఓటర్లకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కృజ్ఞతలు తెలిపారు.

విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి ఇందుకూరుపేట: మండలంలోని సోమరాజుపల్లి గ్రామంలో టిడిపి నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఈదూరు చెన్నయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డిపై భారీ మెజార్టీతో విజయం సాధించడంతో కేక్ కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. వైసిపి అరాచక పాలనను ప్రజలు తిరస్కరించి టిడిపి ప్రభుత్వానికి భారీ మెజారిటీ అందించారన్నారు. కార్యక్రమంలో తుమ్మలపెంట హరి, నాగిరెడ్డి వెంకటరమణయ్య, ఈదురు వినోద్, ఎస్‌కె హఫీజ్, పి శివ తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో సంబరాలు

ప్రజాశక్తి-కావలి: పట్టణం ముసునూరులోని శ్రీరాముని గుడిలో 14వ వార్డ్ జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేశారు. ఎన్.డి.ఎ. కూటమి తరఫున విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముఖ్యంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఘన విజయం సాధించిన సందర్భంగా, కూటమి అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డి గెలిచిన సందర్భంగా అలాగే నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిచి నందున కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా చేసి స్వీట్స్ కంచి ఈ విజయానికి కారకులైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, బిజెపి కార్యకర్తలకు జనసేన నాయకులకు వీర మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలా శ్రీనాథ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గం అధ్యక్షులు, సమ్మును వెంకటసుబ్బయ్య జిల్లా కార్యదర్శి, కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, రవికుమార్, కృష్ణయ్య, టిడిపి నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

కోవూరు పీఠాన్ని దక్కించుకున్న ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఉమ్మడి అభ్యర్థులు విజయం సాధించారు. కోవూరు నియోజకవర్గ నల్లపరెడ్ల కు కంచుకోటగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ పీఠాన్ని దక్కించుకున్నారు. మంగళవారం ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు మొదటి రౌండ్ నుండి మెజార్టీతో వెళుతున్న ప్రశాంత్ రెడ్డి నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై భారీ మెజార్టీతో దూసుకెళ్లారు ఊహించిన దానికంటే 50,వేల. పైచిలుకు. మెజారిటీతో గెలుపొందారు దీంతో. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ. 19వ వార్డు. వవ్వేరు గ్రామ.టిడిపి . పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో. టిడిపి నాయకులు జొన్నలగడ్డ. శివప్రసాద్, జొన్నలగడ్డ. శ్రీలక్ష్మి, జొన్నలగడ్డ .లోకేష్ కుమార్ నాయుడు, కంచర్ల .మురళి చౌదరి, .కర్లపూడి. వెంకటేశ్వర్ల నాయుడు, బొప్పిడి. తిరుమలేశు, బొప్పిడి వెంకటేశ్వర్లు, ముసునూరు. రఘు కుమార్ రెడ్డి, బొప్పిడి. రాజమ్మ, తోనేటి .కిరణ్ కుమార్, .శనగల శ్రావణ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

గంగపట్నంలో టిడిపి నేతల సంబరాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తులత నుంచి రాష్ట్ర మొత్తంలో టిడిపి ఎంఎల్ఎలతో పాటు ప్రశాంతి రెడ్డి ముందంజలో ఉండడంతో ఉదయం నుంచే సంబరాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజలందరూ ఓటు అనే ఆయుధంతో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడారన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులు అరాచకాలు ఎక్కువయ్యాయని ప్రజలు వీటిని భరించలేక అందరూ ఏకమయ్యి టిడిపికి బ్రహ్మరథం పట్టారన్నారు. జనసేన, బిజెపి, టిడిపి ముగ్గురు కలయికతో ఏర్పడే ఉమ్మడి ప్రభుత్వ హయాంలో గంగపట్నం గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుచుకుం టామ న్నారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్ఎగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం గంగపట్నం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసు కుంటామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొం డూరు వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, గుండాల కృష్ణారెడ్డి, పెనుబల్లి రామచంద్ర నాయుడు, కప్ప చైతన్య, మారిబోయిన జనార్దన్, మెట్ట రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల సంబరాలు

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి పోటీచేసిన కావ్య కృష్ణారెడ్డి 29,700 అధిక మెజార్టీ రావడంతో మంగళవారం బోగోలు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు జగన్మోహన్ రెడ్డి దౌర్జన్యం పాలనకు ప్రజలు చరమగీతం పాడారని ,రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎల్ సుధీర్ బాబు, ఎల్ మాధవరావు, తిరుమలేష్, కాంట్రా రఘురాం నాయుడు, ఎస్ కె రఫీ, భాస్కర్, బోగోలు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
బుధవారం 5 జూన్ 2024



'కాకర్ల' విజయం ఉద్యోగస్తులదే : బొమ్మతట్టు

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యునిగా భారీ మెజారిటీతో గెలుపొందిన కాకర్ల సురేష్ విజయం ఉద్యోగస్తుల విజయమని ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు జెఎసి చైర్మన్ బొమ్మతట్టు శ్రీహరి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు కడుపు మండి వైసిపి ప్రభుత్వంపై కన్నెర్ర చేశారన్నారు. ఉద్యోగస్తుల కడుపు కోత వైసిపి ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలించిందన్నారు. అందుకే ఉద్యోగ సంఘాలు టిడిపికి పట్టం కట్టబెట్టిందన్నారు. మాయమాటలు చెప్పి ఎంతోమంది ఉద్యోగుల పైన కేసులు బనాయించి, టిఎ, డిఎ, ప్రభుత్వ అలవెన్స్‌లను దిగమింగి, ప్రశ్నించిన వారిపై దండయాత్ర చేసిన వైసిపి ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు తగురీతిలో గుణపాఠం చెప్పారన్నారు. అందుకే ఈసారి పోస్టల్ బ్యాలెట్‌లో తెలుగుదేశం ప్రభుత్వానికి తాలూకా ఉద్యోగ సంఘాలు అండగా నిలబడ్డారన్నారు. నూతనంగా ఎంఎల్‌ఎగా ఎన్నికైన కాకర సురేష్‌కు ఎపి ఎన్‌జిఒ జెఎసి తరపున ఆయన అభినందనలు తెలిపారు.

మట్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మట్ల రామయ్య లక్ష్మయ్య ఆధ్వర్యంలో టిడిపి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక బీసీ కాలనీలో మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి ఆధ్వర్యంలో రామయ్య లక్ష్మయ్య కేకును కట్ చేసి బాణాసంచాలతో ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవామూర్తులు ఇద్దరు ఉదయగిరి మెట్ట ప్రాంతానికి అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంత ప్రజలు వారికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఈ ప్రాంత ప్రజలకు చేసిన వారి సేవలు వారి ఘన విజయానికి నిదర్శనం అని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై నమ్మకంతోనే మెజారిటీ

- ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో కూటమి అభ్యర్థులను ఇంత మెజార్టీ సాధించడం చంద్రబాబు నాయుడుపై నమ్మకంతోనే ఇవాళ మంచి మెజార్టీ సాధించామని ఆత్మకూరు ఓటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు పట్ల ఆయనపై ఉన్న విశ్వాసం దాంతోపాటు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన స్ఫూర్తి ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల్లో ఒక నమ్మకం కలిగింది. రాబోయే ఐదు సంవత్సరాల కాలం ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రేపటి యువతకి ఒక మార్గం చూపించాలంటే రేపటి మహిళలు, తల్లులకు వాళ్లకు మంచి పరిపాలన అందించి వారి కుటుంబాలకు మంచి జరగాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు పరిపాలన ఉంటేనే బాగుంటుందని ఉద్దేశంతోనే ఇంత పెద్ద మెజార్టీని ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కాబట్టి ప్రజలకు కూటమిపై విశ్వాసం ఉందని చంద్రబాబు నాయుడుపై ఆయన మీద ఉన్న నమ్మకమే ఇవాళ నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకొని ఇవాళ రాష్ట్రంలో పూర్తిస్థాయి మెజారిటీ సాధించిన జిల్లాలలో నెల్లూరు జిల్లా ఒకటిని అన్నారు. రాష్ట్రానికి దిక్సూచి సంక్షేమం తోటి యువతరం బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఇవాళ ఇంత పెద్ద మెజారిటీ పోలింగ్ ఈ రాష్ట్రంలో జరిగిందంటే ఎక్కడెక్కడో రాష్ట్రాల నుండి విదేశాల నుండి యువత అంతా కదలి వచ్చి లక్షలాది మంది యువత రాష్ట్రానికి వచ్చి ఉమ్మడి అభ్యర్థుల పట్ల అంకితభావంతో ఓట్లు వేశారంటే యువత ప్రాధాన్యతను వాళ్ల చెప్పకనే చెప్పారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి దాన్ని స్వీకరిస్తుందన్నారు. ఈ తరం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని గుర్తించి అనేక ప్రభుత్వంలో తీసుకోవాల్సిన పథకాలు గానీ కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉండాలని కోరుకున్నారని తెలిపారు. రేపటి తరం వారి పిల్లలకు మంచి భవిష్యత్తు తీసుకురావాలని కోరుకున్నారు. దానికి తోడు సంక్షేమం సంక్షేమ పథకాలు కూడా తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు. వాళ్లు స్వీకరించారని తెలిపారు. ఈ విధమైన పోలింగుకు పెద్ద ఎత్తున ట్రెండు తీసుకురావడం జరిగిందన్నారు. మాజీఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కైవల్యా రెడ్డి, ఆనం రంగ మయూర్ రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, సుంకర పెంచలయ్య చౌదరి, పెద్ద విజయభాస్కర్ రెడ్డి తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

'ఆనం'ను కలిసిన మేకపాటి దంపతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తన ప్రత్యర్థిపై 7567 మెజార్టీతో ఆనం రామనారాయణ రెడ్డి విజయ ఢంకా మోగించడంతో మంగళవారం ఆనం రామనారాయణ రెడ్డి స్వగృహంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కలిశారు. ఈ మేరకు ఆయనను శాలువాతో సత్కరించి వారిని అభినందించారు.

17వ వార్డులో ఆనం గెలుపుపై సంబరాలు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయంతో తన వార్డు ప్రజలతో కలిసి వార్డులో ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ సర్దార్ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆనం నాయకత్వం వర్థిల్లాలి తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ స్వీట్లు పంచి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఆత్మకూరుకు గతంలో ఆనం.రామనారాయణ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే తిరిగి ఆయన గెలుపునకు నాంది పలకాయని మరోసారి ఆయన మంత్రిగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తారని తెలిపారు.

'ఆనం' విజయంతో అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు



మేకపాటికి కంచుకోటగా నిలిచిన ఆత్మకూరు నియోజకవర్గాన్ని 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించి టిడిపి జెండాను ఎగురవేశారు. ఇక్కడ నుండి టిడిపి తరపున పోటీచేసిన ఆనం రామనారాయణ రెడ్డి సమీప ప్రత్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిపై నువ్వా..నేనా.. అన్న రీతిలో 7106ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఘనవిజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలు అందజేత

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు నియోజకవర్గంలో టిడిపి నేతలు విజయదుందుభి మోగించారు. మంగళవారం నిర్వహించిన కౌంటింగ్‌లో వారు అగ్రభాగాన నిలిచి ఎంపిగానూ, ఎంఎల్‌ఎలుగా విజయకేతనం ఎగురవేశారు. ఆమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలిచిన అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారంను అందజేశారు.



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న సర్వేపల్లి అభ్యర్థి చంద్రమోహన్‌రెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న కావలి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న నెల్లూరుసిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు

కౌంటింగ్‌లో నువ్వా.. నేనా..

- చివరికి 'ఆనం'ను వరించిన విజయం

- సంక్షేమానికి సంకేత స్థానం దక్కక సతికిల పడ్డ ఫ్యాన్..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

2024 సార్వత్రిక ఎన్నికల్లో మేకపాటి కంచుకోట అయిన ఆత్మకూరు నియోజకవర్గం గడ్డపై తెలుగుదేశం జెండా విజయకేతనం ఎగరవేశారు. ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యర్థి వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిపై 20 రౌండ్లు ముగిసే సరికి పోస్టల్ బ్యాలెట్‌లతో కలిపి టిడిపి అభ్యర్థి అనం రామనారాయణ రెడ్డి 7106 ఓట్లుతో గెలుపు మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గతంలో ఆనం రామనారాయణ రెడ్డి చేసిన అభివృద్ధికి ప్రజల పట్టం కట్టడం చాలా సంతోషకరమైన విషయమని ఆత్మకూరు అభివృద్ధికి ఆనం ఆనం రామనారాయణరెడ్డితోనే మళ్లీ పూర్వ వైభవం తిరిగి రాగలరనే శుభ పరిణామంతోనే ఆత్మకూరు ప్రజలు ఆనంను గెలిపించుకొని ఆత్మకూరు ప్రజలు తమ అభిమాన నాయకుడిని గెలిపించుకోవడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనంద కోలాహాల నడుము తీపి మిఠాయిలు పంచి పెట్టుకుంటూ బాణాసంచా తేల్చుకుంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఏ మాత్రం ఆసక్తి చూపిస్తున్నట్లు ఎక్కడా కనపడలేదు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమాలు, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మేకపాటి విక్రమ్‌రెడ్డి చేసిన ప్రచారం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు లాగే అష్టగతమయిందని, ప్రస్తుతం జరిగిన ఎన్నికలలను చూస్తే క్షుణ్ణంగా అర్థమవుతుంది. ఇక ఆత్మకూరుని అభివృద్ధి ప్రదాత ఆనం రామనారాయణ రెడ్డి అధికారంతో పరుగులు పెట్టించేందుకు తన శక్తివంచన కృషి చేయడానికి సిద్ధమవుతున్నారని టిడిపి శ్రేణులు చెబుతున్నారు.

'కాకర్ల' విజయంపై మండల నేతల హర్షం

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్‌ఎగా కాకర్ల సురేష్, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు విజయం సాధించడంపై జలదంకి మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడం శుభ పరిణామమని మండల టిడిపి అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు రాష్ట్రంలో విజయం సాధించడం రాష్ట్ర అభివృద్ధికి మలుపు అన్నారు. అన్ని పార్టీల నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జలదంకి మండలంలోని పలు గ్రామాలలో ఉమ్మడి పార్టీల నాయకులు బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు



ఉదయగిరి నియోజక వర్గం ఎంఎల్‌ఎగా కాకర్ల సురేష్, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు విజయం సాధించడంపై జలదంకి మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో ఉమ్మడి అభ్యర్థులు విజయ్ దుందుభి మోగించారు. ఈ నేపథ్యంలో వరికుంటపాడు మండలంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు బాణా సంచాలు కాల్చి బైకుల తోటి ర్యాలీగాను పసుపు రంగు చల్లుకుంటూ కోలాహాలంగా ఆనందం వ్యక్తం చేశారు.

వాడవాడల టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కనీ విని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం, కాకర్ల సురేష్ గెలుపు సాధించడంపై బాణాసంచారాలు పేల్చి కేకులు కట్ చేసి సంతోషం వ్యక్తచేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ పూర్తిగా ప్రజల విజయమని ప్రజలు తిరుగుబాటు చేస్తే ఎవరు తట్టుకోలేరని అన్నారు. తెలుగుదేశం కూటమిని ప్రజలు విశ్వసించారని పేర్కొన్నారు. దేవాలయాల్లో, మసీదుల్లో చర్చిలలోప్రార్థనలు నిర్వహించారు. ఈ విజయం కూటమి ప్రభుత్వానికి మరింత బాధ్యత పెంచిందని సందర్భంగా నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా మైనారిటీ నాయకులు షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పు ఎవరూ ఊహించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఇంత తిరుగుబాటు రావటంవిశేషంగా ఉందన్నారు. అలాగే తెలుగు యువత నాయకులు జల్సా యాదవ్ మాట్లాడుతూ అభ్యర్థికాకర్ల సురేష్, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించుకుంటామని చేసిన శపథం ప్రతి కార్యకర్త నెరవేర్చుకున్నాడన్నారు. మైనారిటీ నాయకులు సయ్యద్ సజీల్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అనుభయమైన ఈ తీర్పు చరిత్ర తిరగ రాసిందన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపార వర్గాలు చేసిన కృషి ఫలించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ప్రతిఒక్క ఓటరు అలోచించి తీర్పు చెప్పారన్నారు. ఉదయగిరి అభివృద్ధి ప్రదాతలు సేవామూర్తులు ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ కు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

వస్త్రవ్యాపారుల సంబరాలు

ప్రజాశక్తి-కావలి



కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపి, జనసేన కూటమి అత్యంత భారీ మెజార్టీతోటి గెలిచిన సందర్భంగా కావలి అరుణోదయ మార్కెట్లో కందుకూరి వెంకట సత్యనారాయణకు అభినందనలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం అరుణోదయ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ చన్నా వెంకటసత్యనారాయణ, అమరా నాగేశ్వరరావు, సివిసి సత్యం, వాయుగుండ్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రశాంతినగర్లో ఆనందోత్సాహాలు

ప్రజాశక్తి-కావలి



రాష్ట్రంలో ఎన్.డి.ఎ. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, కావలిలో కావ్య క్రిష్ణారెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచిన సందర్భంగా కావలి ప్రశాంతి నగర్ లో టిడిపి సీనియర్ నాయకులు కావేటి కోటయ్య ఆధ్వర్యంలో కె.శివకుమార్ నాయకత్వంలో సంబరాలు అంబరాన్నంటాయి. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. బనసంచాలు పేల్చి, పండుగ చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి అనంతసాగరం

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో టిడిపి శ్రేణులు స్థానిక మండల కేంద్రంలో మంగళవారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత మాట్లాడుతూ ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి 6880 ఓట్లు మెజార్టీతో గెలుపొందడంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హర్షాదిరేఖాలతో నినదిస్తూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోయే నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి కారణం వైసిపి ప్రభుత్వం తీసుకున్న అనైతిక నిర్ణయాల వల్ల జగన్మోహన్ రెడ్డి ఏకవైఖరి విధాన చర్యల వల్ల సామాన్యుల్లో వ్యతిరేకత పెరగడమే కాకుండా రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చి అభివృద్ధి లేమితో యువత, ప్రజలు జగన్ నియంతృత్వ పాలనపై విసుగుచెంది ఉన్నారని, సామాన్యుల జీవితాలలో వెలుగు ఒక్క చంద్రబాబుకే సాధ్యమని భావించి రాష్ట్ర ప్రజలు టిడిపిని ఆదరించడం వల్లే ఇంతటి ఘన విజయాన్ని అందించారని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ టిడిపిని ఇంతటి ఘన విజయాన్ని అందించిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో పసుపు సైనికులు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందంతో ఉరకలు వేస్తూ గెలుపు సంబరాలు మిన్నంటుకున్నాయి. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి, అనంతసాగరం బిట్-1 ఎంపిటిసి రాపూరు బుజ్జమ్మ, నరసారెడ్డి, ఖాసీం భాషా, ఫక్రుద్దీన్, సైపుద్దీన్, జావిద్ భాషా, యూనిస్ తదితరులున్నారు.

29వేల ఓట్ల భారీ మెజారిటీతో కావ్య క్రిష్ణారెడ్డి విజయం

ప్రజాశక్తి-కావలి

మంగళవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కావలి కూటమి (టిడిపి) అభ్యర్థి దగ్గుమాటి వెంకటకృష్ణా రెడ్డి తన సమీప వైసిపి అభ్యర్థి మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిపై ఘన విజయం సాధించారు. ఆయన ఘన విజయం పట్ల కావలి నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక పరిపాలనకు విసిగిపోయి ప్రభుత్వ మార్పు కోసం కసితో కోరుకున్న ప్రజలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. గెలిచిన వెంటనే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎం ఎల్ ఎ అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు క్రిష్ణారెడ్డిని తమ భుజాలమీద ఎత్తుకుని ఊరేగించారు. పట్టణంలోని 23వ వార్డులో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు బాణసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. బృందావనం కాలనీలోనూ, క్లాత్ మార్కెట్ల వద్దను, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా టపాసులు కాల్చుతూ, సంబరాలు చేసుకున్నారు. ఆనందంతో డాన్సులు వేశారు. గతంలో కావలి నియోజకవర్గంలో మాగుంట పార్వతమ్మ గెలిచినప్పుడు 20వేల మెజారిటీ వచ్చింది. ఆ తరువాత టిడిపి అభ్యర్థి బీద మస్తానరావు స్వల్ప మెజారిటీతో గెలిచారు. మరో 2 సార్లు వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి గెలిచినా ఒకసారి 5వేల లోపు, మరోసారి 10వేలకు లోపు మెజారిటీలు మాత్రమే వచ్చాయి. వీటన్నింటి రికార్డ్‌లను బ్రేక్ చేస్తూ కావ్యా క్రిష్ణారెడ్డి 29,637 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం ప్రతి కూటమి నాయకులకు హర్షాతిరేకాలను పెంచింది. పాతూరులోనూ, జనతా పేటలోనూ, వాయినందన ప్రెస్ వీధిలోనూ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. బుధవారం ఈ సంబరాలు అంబరాన్నంటుతాయాని నాయకులు అంటున్నారు.



విజయకేతనం చూపుతున్న కావ్య క్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర



జాడలేని 'జలకళ'

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం రైతులకు ఉచిత బోర్లు వేసేందుకు తెచ్చిన వైసిపి జలకళ పథకం అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్లుగా సాగుతోంది. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారోలేదో తెలీదు. వైఎస్ఆర్ జలకల పథకం మండలంలో మందకొడిగా సాగుతోంది. దీంతో రైతులలో జలకళ పథకం పై తీవ్ర నిరాశ నెలకొంది. రెండున్నర ఎకరాలు ఉన్న రైతులకు ఉచిత బోరు మోటర్ వేసేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది. ఒక రైతుకు రెండున్నర ఎకరాలు ఉంటే అర్హులు లేకపోతే ఇద్దరు ముగ్గురు రైతులు కలిపి కూడా బోరువేయించుకునే అవకాశం కల్పించింది. ఈ పథకంలో నిబంధనల ప్రకారం బోర్లు వేసేందుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. మెట్ట ప్రాంతంలో వేల ఎకరాలకు పైగా సాగుభూమి ఉంది. ఇప్పటికీ బోర్లు లేక పంటలు సరిగా పండని పొలాలు అనేకం ఉన్నాయి. చాలా మంది రైతులు నీటి గుంటలలో, పక్క రైతుల బోర్ల నుంచి సాగు నీరుతీసుకుని పంటలు పండిస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం కింద ఉచిత బోర్ల పథకం మండలంలోని రైతులు సొంతంగా బోర్లు వేసుకునేందుకు ఉత్సాహం చూపించారు. మండల వ్యాప్తంగా ఉన్న సన్న చిన్న కారు రైతులు వైఎస్ఆర్ జలకళ లో భాగంగా వేసే ఉచిత బోర్లకోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. 300 అడుగుల లోతు వరకు ఈ బోర్లు వేసే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మంచిదైన ప్పటికి రోజులు గడిచిపోతున్నా బోర్లు మాత్రం వేయని పరిస్థితి నెలకొంది.బోర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు ఎదురు చూస్తున్నారు. బోర్లు వేసేందుకు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు.బోర్లు వేసేందుకు పెద్ద ఎత్తున రైతులు ముందుకు వచ్చినా పథకం అమలు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ ఉచిత బోర్లు వేయడం ద్వారా ఎస్సి, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుంది. అటువైపు అడుగులు మందకొడిగా పడుతున్నపరిస్థితి ఉంది.



టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-కొండాపురం

సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు విడుదలైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడంతో మండలంలో టిడిపి శ్రేణులు సంబరాలలో మునిగిపోయారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయం సాధించారని మండలంలోని టిడిపి శ్రేణులు ఊరురా సంబరాలు నిర్వహించి కేకులు కట్ చేస్తున్నారు. ఒకవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నప్పటికీ మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్న టిడిపి శ్రేణులు చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరుసన్నారు. ఈ సందర్భంగా టిడిపి టిడిపి సీనియర్ నాయకుడు గంటలకు నరసింహులు మాట్లాడుతూ ఇది ప్రజల విజయమన్నారు. ముందుగా ఉదయగిరి అభ్యర్థిగా ఎన్నికైన కాకర్ల సురేష్‌కు మండల ప్రజలు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇంతకాలం మౌనంగా ఉండి ఓటుతో తగిన బుద్ధి చెప్పారన్నారు.

మూగ జీవాలకు మేత కరువు..

- వేధిస్తున్న గ్రాసం కొరత
- ఇబ్బందులు పడుతున్న పశు పోషణ పెంపకందారులు
- ఆహారం లేక అల్లాడుతున్న మూగ జీవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మూగ జీవాలకు మేత కరవై పోతుంది. మండలంలో పశుగ్రాసం కొరత ఏర్పడడంతో ఆహారం లేక మూగ జీవాలు అల్లాడిపోతున్నాయి. వీటికి తగ్గట్టు ఎండలు మండి పోతుండడంతో పశుపోషణ పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు వ్యవసాయం తరువాత పశుపోషణ ప్రధాన జీవనాధారం. వర్షాలు కురిసినప్పటికీ రైతులు పంటలు పండించేందుకు మొగ్గు చూపడం లేదు. పెరిగిన ధరల కారణంగా సాగు చేయడం కష్టంగా ఈ తరుణంలో పశుపోషణ ముఖ్య జీవనాధారమైన ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడం రైతులు పంటలు పండించక పోవడం వల్ల బీడు భూములు దర్శనమిస్తున్నాయి.

గడచిన ఏళ్లలో మెండుగా వర్షాలు పడుతుండడంతో గ్రామాలలో గొర్రెలు, మేకలు, పశువులు మందలుగా ఉండేవి. పాల దిగుబడితో పాటు పశువుల పేడతో ఎరువులు లేకుండా పొలాలు సాగులో ఉండేవి. నిత్యం పశువులతో కళకళలాడే గ్రామాలు వర్షాలు పడక పోవడం పంటలు సాగు కాకపోవడంతో పశుగ్రాసం కరువై పశువులను కబేళాలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఆరు మాసాల క్రితం భారీ వర్షాలు కురిసినప్పటికీ పశువులకు మేత దొరకడం లేదు.

మండలంలోని చెరువులు, కుంటల్లో నీరు సమృద్ధిగా ఉన్నా రైతులు వ్యవసాయంపై మొగ్గు చూపకపోవడం వల్ల పంట పొలాలు బీడు భూములుగా మారాయి. దాంతో పశుపోషణ కష్టంగా మారింది. దూరంగా వెళ్లి పొలాలు కలియ తిరిగినా పచ్చగడ్డి దొరకడం కష్టతరంగా మారింది. అడవులలో పనికి వెళ్లిన వారు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో అక్కడ పచ్చగా ఉన్న గడ్డి అగ్నికి ఆహుతి అవుతుంది. మరోపక్క ఎండుగడ్డి ధరలు భగ్గుమంటున్నాయి. పశువులకు సరైన మేత లేక పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు పాడి పశువులను తక్కువ ధరలకు కబేళాలకు అమ్ముకుంటున్నారు. దానిపై ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై పశుగ్రాసాన్ని అందజేయాలని పెంపకందారులు రైతులు కోరుతున్నారు. కొండలలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఉన్న బోధ కాలి బూడిద అవుతుంది. దాంతో ఎక్కడ పచ్చగడ్డి కనిపిస్తే గొర్రెల కాపరులు అక్క డకు వలసలు వెళ్తున్నారు.



పక్క గ్రామాలకు వలస వెళుతున్న గొర్రెలు

మేత దొరకడం లేదు.. రైతు, కొండయ్య

వర్షాల్లేక పశుగ్రాసం కొరత వెంటాడుతోంది. అడవి ప్రాంతాలకు వెళ్లి పశువుల కోసం బోధ తెచ్చు కుంటున్నాను. కొండలకు నిప్పు పెడుతుండడంతో బోధ కూడా దొరకడం లేదు. పశుగ్రాసానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.

మేత ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లాల్సిందే..

గొర్రెల యజమాని, వెంకటసుబ్బయ్య

మాకు 60గొర్రెలు ఉన్నాయి. వేసవి కాలంలో మేత కరువైనందున ఎక్కడ మేత దొరుకుతుందో అక్కడికి సద్దిమూట ఎత్తుకొని వెళ్లాల్సిందే. కూలీల ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయం చేసిన ఖర్చులు కూడా రావడం లేదు. వ్యవసాయం వదిలేసి గొర్రెల కొనుగోలు చేసి కొండ ప్రాంతాలకు వెళ్లి మేపుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం అధికారులు స్పందించి సబ్సిడీ ధరలపై పశుగ్రాసం పంపిణీ చేయాలి.

పొంచి ఉన్న ప్రమాదం..

- పట్టించుకోని అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం
- భయాందోళనలో గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జడదేవి జాతీయ రహదారి నుండి గ్రామానికి వెళ్లే మార్గం సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫారం స్తంభం కిందకు వంగి ప్రమాదపు అంచుల్లో ఉండడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై నిత్యం వందలాదిమంది ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జడదేవి, చెన్నంపల్లి, మంగాపురం, తూర్పు బోయమడుగుల, గువ్వాడి, కాంచెరువు గ్రామాల వారు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వస్తున్న ఈదురు గాలులకు పొరపాటున స్తంభం విరిగి వైర్లు కింద పడితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పొంచి ఉన్న ప్రమాదాన్ని అరికట్టేందుకు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదం జరగకముందే కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని ఆవేదన చెందుతున్నారు.

'దీపం' కోసం తప్పని తిప్పలు..

- దీపం గ్యాస్ పాయింట్ ఎత్తివేతపై ఆగ్రహం
- ఉదయగిరిలో ఇచ్చేలా అధికారులు చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి




ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఉదయగిరి పాయింట్ ఎత్తేయడంతో దీపం వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దాంతో ఒక గ్యాస్ బండల్ కొనుగోలు చేయాలంటే బుక్ చేసి ఎదురు చూడాల్సిన దుస్థితి ఎదురవుతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పాయింట్ దుత్తలూరుకు మారడంతో అనేక ఇబ్బందులు వినియోగదారులు ఎదుర్కోవాల్సి వస్తుందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ నుండి అన్ని మండలాలకు కూడా గ్యాస్ బండలు సరఫరా అవుతుండేవని, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన గోడౌన్ కూడా ఇప్పుడు నిరుపయోగంగా దర్శనమిస్తుంది. ఇంత వ్యవస్థ ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీ ఎందుకు తరలించారనేది ఎవరికీ అర్థం కాకుండా పోయిందని వినియోగదారులు పలువురు పెదవి విరుస్తున్నారు. ఉదయగిరి పాయింట్ అందరికీ సరిహద్దుగా ఉండేదని, అత్యవసరమైన లబ్ధిదారులు ఉదయగిరికి వచ్చి ఏజెన్సీలో గ్యాస్ బండను తీసుకొని వెళ్లేవారు. కానీ ఏజెన్సీ ఇక్కడ నుంచి తరలించటంతో దీపం గ్యాస్ లబ్ధిదారులకు మరింతగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక కుటుంబానికి దీపం గ్యాస్ పథకం కింద మంజూరు అయితే ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం వర్తించదు, డబ్బు పెట్టి ప్రయివేట్ గ్యాస్‌ను కొనుగోలు చేసే శక్తి పేదలకు లేదు బుకింగ్ చేసుకొని వారి పరిస్థితి అయితే మరి దారుణంగా మారిందన్నారు. ఉదయగిరి అయితే ఎప్పుడైనా వచ్చి సిబ్బందితో బుకింగ్ చేయించుకొని సిలిండర్ తీసుకువెళ్లేవారమని కానీ ఇప్పుడు దత్తులూరు కేంద్రానికి వెళ్లాలంటే చుట్టుపక్కల దీపం లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఏజెన్సీ పాయింట్‌కు చేరుకోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయగిరి నియోజకవర్గంలోని దీపం లబ్ధిదారులు మళ్లీ కట్టెల పొయ్యినే ఆశ్రయించే విధంగా తమ తలరాతలు మారయని వినియోగదారు లబోదిబోమంటున్నారు. ఇటీవల దత్తలూరు ఏజెన్సీ పాయింట్ వద్ద గొడవలకు దారితీసాయని జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తీసివేసిన ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని తిరిగి ఉదయగిరిలోనే పునరుద్ధరించాలని జిల్లా ఉన్నత అధికారులను దీపం ఇండియన్ గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

52,363 ఓట్ల ఆధిక్యంతో టిడిపి విజయం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు టీడీపీ అభ్యర్థిగా తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై 52363 ఓట్ల విజయం సాధించారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో మంగళవారం జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో 24 రౌండ్ల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంతిరెడ్డి 40 భారీ ఎండను సైతం లెక్క చేయక తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగారు. ఒకవైపు ప్రసన్నకుమారెడ్డి.. వేమిరెడ్డి దంపతులు పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ ఫిరాయించారని, వారిపై లేనిపోని మా ప్రజల మెప్పు పొందాలని ప్రయత్నించారు. ప్రశాంతిరెడ్డి ఏ' రోజుకు ఆ రోజు ప్రసన్నకుమారెడ్డి మాటకు ధీటుగా సమాధానమిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగారు. దీంతో పాటు ఇందుకూరుపేట, బుచ్చి, విడవలూరు, కోవూరు భారీ స్థాయిలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరడం కూడా ప్రశాంతిరెడ్డికి కలిసి వచ్చింది. పార్టీలో చేరిన వారితో అంతవరకు పార్టీలో ఉన్న వారిని సమన్వయం చేసుకుని ఈ ఎన్నికల సంగ్రామంలో తనదైన శైలిలో సాగారు. తాము ప్రజలకు సేవ చేసేందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చామే తప్ప ప్రసన్నకుమార్ రెడ్డి లాగా ప్రకృతి వన రులను దోచుకోవడానికి రాలేదని చెప్పడం. తాము చేసిన సామాజిక కార్యక్రమాలను వివరించారు.ఒక్కసారి అవకాశం ఇస్తే తాము ఏమిటో చూపిస్తామని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఆమెకు పూర్తిగా కలిసి వచ్చాయి. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంలో ప్రశాంతిరెడ్డితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, వీరితో పాట జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమిష్టిగా కష్ట చేశారు.



బాణా సంచ కాల్చుతున్న దృశ్యం

సజావుగా కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గానికి సంబంధించి నెల్లూరులోని ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 8.30 గంటలకు ఈవీఎం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించేలా కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈ కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకున్నారు. నిర్ణీత సమయానికే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దగ్గరుండి పర్యవేక్షణ ప్రారంభించారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగేలా అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రం ప్రాంగణంలో సెల్ఫోన్లు రాకుండా పోలీసులు మూడంచెల భద్రత చేపట్టారు. కేవలం మీడియా సెంటర్ వరకు మాత్రమే మీడియా ప్రతినిధులకు ఎన్నికల



కౌంటింగ్ చేస్తున్న అధికారులు

అంబరాన్నంటిన టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వాడవాడల అంబరాన్నంటిన సంబరాలు నిర్వహించుకున్నారు. మంగళవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంచి మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై గెలవడంతో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వాడవాడలా కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనకు నాంది పలికి తెలుగుదేశం పార్టీకి వెల్కమ్ పలకడం చాలా శుభపరిణామం అన్నారు. రాజకీయాల్లో ఎంతో అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని వారు కోరుకున్నారు.



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

విడవలూరులో పడకేసిన పారిశుద్ధ్యం..

..అవస్థల్లో ప్రజలు
..పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-విడవలూరు

స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎటుచూసినా చెత్తకుప్పలతో నిండిపోయింది. పంచాయతీ పరిధిలో ఎవరు పట్టించుకోక పోవడంతో బస్టాండ్ సెంటర్లోని దుకాణదారులు చెత్తను రోడ్డుపై వేస్తుండడంతో రోడ్డుకి ఇరువైపులా ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడం వలన దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు అంటున్నారు. ఈ చెత్త వలన దోమలు పందులు బెడద ఎక్కువ అవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ముత్రిపాడు సెంటర్లో చెత్తను తొలగించి పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



చెత్త పడి ఉన్న దృశ్యం

సోమిరెడ్డి గెలుపై హర్షం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లిలో టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపొందారు. వైసీపీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి 16 వేలకు పైగా ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. సర్వేపల్లి సోమిరెడ్డి 2004-09-14-19 ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలయ్యారు. 2024 గెలవడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

సోమిరెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి శాసన సభ్యులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం సాయంత్రం వెంకటాచలంలోని నాగూర్ మీరయ్య నిషాన్ దర్గా వద్దకు భారీగా విచ్చేసిన ముస్లిం మైనార్టీ మహిళలతో కలిసి స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు క్యాబినెట్ లో సోమిరెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని దంపూర్ రామచంద్రాపురం ప్రాంతాలలో కలుషిత నీరు తాగడం వల్ల వాంతులు విరోచనాలతో గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యారు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ అమర్నాథ్ రెడ్డి వారికి తగిన చికిత్స అందించి డిశ్చార్జ్ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని త్రాగునీరు ఎక్కడ కలుషితం కాకుండా చూడాలని వాటర్ ని కాచుకొని తాగాలని చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోని మురికిగుంటల వద్ద బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని అన్నారు.

పెరిగిన చికెన్ ధరలు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు తదితర ప్రాంతాలలో మంగళవారం చికెన్ ధరలు పెరగడంతో కొనుగోలుదారులు తగ్గుముఖం పట్టారు. చికెన్ ధరలు తగ్గినప్పుడు కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నారని ధరలు పెరిగినందువల్ల వ్యాపారాలు సజావుగా సాగడం లేదని చికెన్ దుకాణదారులు వాపోతున్నారు కేజీ చికెన్ 280 స్కిన్‌లెస్ 300 రూపాయలు లెక్కన అమ్ముతున్నారు



ఉరేసుకున్న దృశ్యం

ఉరి వేసుకుని కార్మికుడు మృతి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని ముంబయి జాతీయ రహదారి గీతాంజలి కళాశాల సమీపంలోని ఆర్కే డ్రీమ్ సిటీలో పనిచేస్తున్న ఒ ఒరిస్సా నుంచి వచ్చిన కార్మికుడు కుటుంబ కలహాల కారణంగా ఆ ప్రాంతంలో మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది. ఈ ఆర్కే డ్రీమ్ సిటీ నిర్మాణంలో ఉన్న పనుల కోసం ఒరిస్సా నుంచి వచ్చిన సుజిత్ అనే కార్మికుడు కుటుంబంతో కలిసి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భార్య, భర్తల మధ్య తేలికపాటి మనస్పర్థలు రావడంతో భార్య ఊరికి వెళ్లింది. ఈ నేపథ్యంలో తీవ్ర ఆవేదనకు గురైన సుజిత్ పనిచేస్తున్న ప్రాంతంలోనే ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇస్కపాలెంలో తాగునీటి ఇక్కట్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం ఇస్కపాలెం గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పరిపాలన అధికారుల చేతుల్లోకి వెళ్లినప్పటి నుంచి గ్రామంలో ఈ దుస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భానుడు తన ప్రకోపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఈ నే పథ్యంలో తాగునీరు బంద్ కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో వెయ్యికి పైగా కుటుంబాలు ఉన్నారు. కుటుంబాలకు తాగునీటి వసతి కల్పించేందుకు సుమారు అర కిలోమీటర్ల దూరంలో వున్న కోదండరామపురం ప్రాంతం నుంచి డైర రెక్ట్ పంపింగ్ సిస్టం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించింది. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడంతో ప్ర జాప్రతినిధుల నుంచి అధికారుల చేతుల్లోకి పాలన వెళ్లింది. అప్పటి నుంచి అంటే దాదాపుగా నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. తాగునీటి ఎద్దడి సమస్య గురించి సంబంధిత శాఖ అధికారుల ద ష్టికి తీసుకెళ్లిన ప్పటికి ఎటువంటి ప్రయోజనం లే కుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన చర్య లు తీసుకొని తాగునీటి ఎద్దడి సమస్యను పరిష్కరిం చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కందుకూరు రాజకీయ ముఖ చిత్రంలో

టిడిపికి అత్యధిక ఆధిక్యం

19, 063 ఓట్లతో ఇంటూరి గెలుపు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ నియోజకవర్గ టిడిపి చరిత్రలోనే అత్యధికంగా 19063 ఓట్ల ఆధిక్యతతో ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు గుర్రం ఎక్కారు.మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇంటూరి నాగేశ్వరరావు పై చేయి సాధించాడు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లోను ఇంటూరిదే ఆధిక్యత. గత శాసనసభ ఎన్నికల్లో వైసిపికి ఆధిక్యత సాధించగా కందుకూరు పట్టణంతోపాటు ఉలవపాడు, గుడ్లూరు లింగసముద్రం మండలాలలో అప్పట్లో వైసిపికి ఆధిక్యత కొనసాగించింది. ఈసారి టిడిపి ఆధిక్యత కందుకూరు మున్సిపాలిటీతోపాటు ఉలవపాడు, గుడ్లూరు ,లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు మండలాల్లో టిడిపి ఆధిక్యత సాధించింది. ప్రత్యేకించి ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో టిడిపికి ఆధిక్యత లభించటం ఆ పార్టీ నేతలనే ఆశ్చర్యపరిచింది. పోలింగ్ అనంతరం సాగిన విశ్లేషణలో ఉలవపాడు ,గుడ్లూరు మండలాల్లో వైసిపికి ఆధిక్యత లభిస్తుందని తెలుగుదేశం నాయకులు కూడా లెక్కలు వేశారు. అయితే వారి లెక్కలకు భిన్నంగా ఆ రెండు మండలాల్లోనూ తెలుగుదేశం ఆధిక్యత సాధించింది. వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సామాజిక వర్గీయులు ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో గణనీయ సంఖ్యలో ఉన్నారు. ఉలవపాడు మండలంలో ఇతర వెనకబడిన తరగతులకు చెందిన ఓటర్ల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. సామాజిక వర్గ సమీకరణలు ఎన్నికల్లో ఎంతోకొంత పనిచేస్తాయని టిడిపి నాయకులు కూడా ముందుగా అంచనా వేసినప్పటికీ వారి అంచనాలకు భిన్నంగా ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో సైకిల్ జైత్ర యాత్ర సాగింది. మరో విశేషం ఏమిటంటే 1982లో తెలుగుదేశం ఆవిర్భవించిన తర్వాత ఇప్పటి వరకూ జరిగిన శాసనసభ ఎన్నికలో సైకిల్ శిభిరానికి 19063 ఓట్ల ఆధిక్యత రాలేదు. 1983 -1985లో నందమూరి తారకరామారావు ప్రభంజనం వీచినప్పటికీ ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపు గుర్రం ఎక్కలేకపోయారు. 1994- 1999 ఎన్నికల్లో మాత్రం ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఆ రెండు ఎన్నికల్లోను డాక్టర్ దివి శివరాం తెలుగుదేశం అభ్యర్థిగా గెలుపు గుర్రం ఎక్కారు. అయితే అప్పట్లో ఆయనకు ఇంత ఆధిక్యత రాలేదు. 1994 శాసనసభ ఎన్నికల్లో దివి శివరాంకి 6,025 ఓట్ల ఆధిక్యత తో గెలుపొందారు. ఆ తర్వాత ఎన్నికల్లో కేవలం 1,525 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మరో విశేషం ఏమిటంటే



ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు నియోజకవర్గాన్ని అనేక ఏళ్లపాటు శాసించిన దివి, మానుగుంట కుటుంబాలు దాదాపు కనుమరుగయ్యాయి. శివరాంతో పాటు ఆయన తండ్రి దివి కొండయ్య చౌదరి ఈ నియోజకవర్గంలో నుంచి మూడుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఇక మానుగుంట మహీధర్ రెడ్డి ఆయన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఈ నియోజకవర్గంలో నుంచి ఏడు సార్లు గెలిచారు. ఇప్పటి శాసనసభ ఎన్నికల్లో ఈ రెండు కుటుంబాలకు టిడిపి , వైసిపిల నుంచి అభ్యర్థిత్వం లభించలేదు.

టిడిపి కార్యకర్తల సంబరాలు



గుడ్లూరులో సంబరాలు చేసుకుంటున్న టిడిపి, జనసేన కార్యకర్తలు

ప్రజాశక్తి-గుడ్లూరు

రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడం, కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి జయకేతనం ఎగరవేయడం పట్ల గుడ్లూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి గంట గంటకి వెలువడుతున్న ఫలితాలు టిడిపి గెలుపు వైపు దూసుకుపోతూ ఉండడంతో తెలుగుదేశం కార్యకర్త లు ఆనందంతో కేరింతల కొడుతూ స్థానిక బస్టాండ్ సెంటర్ దగ్గరకి చేరుకొని మిఠాయిలు పంచారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు గుడ్లూరు బీసీ కాలనీలో జనసేన కార్యకర్తలు మిఠాయిలు పంచారు.



లింగసముద్రంలో టీవీలో ఆసక్తిగా ఫలితాలు చూస్తున్న జనం

లింగసముద్రం :సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అఖండ మెజార్టీతో భారీ విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారు. కనీవినీ ఎరుగని విజయంతో అద్భుత ఫలితాలు రావడంతో ఆనందోత్సవాలలో మునిగి తేలుతున్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మంచి మెజారిటీ సాధించడంతో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు బాణాసంచాలు కాల్చి తెలుపుకున్నారు. తెలుగుదేశం పార్టీకి 2, 890 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది గత ఎన్నికల్లో వైసిపికి మండలంలో 1400 మెజార్టీ వచ్చింది. ఇంత పెద్ద ఎత్తున మెజార్టీ రావడం టిడిపి నాయకులు కూడా ఊహించలేదు. ముఖ్యంగా గ్రామాల్లో అనుకున్న దానికంటే ఎక్కువ మెజార్టీ రావడం వల్ల మెజార్టీ పెరిగిందని టిడిపి నాయకులు చర్చించుకుంటున్నారు. మెజారిటీ వివరాలు ఇలా ఉన్నాయి.

యర్రారెడ్డిపాలెం 8 (వైసిపి),తిమ్మారెడ్డి పాలెం 515 (వైసిపి),గంగపాలెం 31 (టిడిపి), మాలకొండరాయునిపాలెం 141(వైసిపి), విశ్వనాధపురం 66 (టిడిపి),వి ఆర్ కోట 905(టిడిపి), లింగసముద్రం 575(టిడిపి),పెంట్రాల 124(టిడిపి), ఆర్ఆర్ పాలెం 124 (టిడిపి), మొగిలిచర్ల 7 (వైసిపి), చిన్నపవని 1064 (టిడిపి), అన్నెబోయినపల్లి 20 (వైసిపి), అంగిరేకులపాడు 261 (టిడిపి), మేదరమెట్లపాలెం 64(టిడిపి),పెద్దపవని 446(టిడిపి),ముత్యాలపాడు 74 (వైసిపి)

మేదరమెట్లపాలెంలో..

తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడంతో మండలంలోని మేదరమెట్ల పాలెం గ్రామంలో ఘనంగా సంబరాలు చేశారు. బాణా సంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.మంగళవారం రాత్రి గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు,నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసుకొని సంబరాల్లో పాల్గొన్నారు. ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి 64 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది.అరాచక ప్రభుత్వానికి చమర గీతం పాడి అభివద్ధి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని సర్పంచ్ మాధవి అన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించడం, పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లక్ష ఓట్లకు పైగా మోజార్టీని సాధించడంతో భక్తవత్సలనగర్ సెంటర్ ప్రాంత టిడిపి



శ్రేణులు బాణాసంచాను కాల్చి , మీఠాయిలు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతం అయినప్పటికీ జిల్లా లోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల ఫలితాలు టిడిపి అభ్యర్థులు మోజార్టీ ప్రకటించిన ప్రతి సారీ బాణా సంచాను కాల్చి నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి.



కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ కూరపాటి మాధవి